కిడ్నీ రోగుల ప్రాణాలకు భద్రత ఏది..?

వామపక్షాల నాయకులు

విశాలాంధ్ర - పలాస: కిడ్నీ రీసెర్చ్ కేంద్రం వచ్చేసిందని ప్రభుత్వం ప్రచార ఆర్భాటం చేస్తుంది తప్పా కిడ్నీ రోగులకు మేలు చేసిందేమి లేదని వామపక్షాల నాయకులు విమర్శించారు. సోమవారం జరిగిన వామపక్ష నేతల సమావేశంలో ఇటీవల మామిడిపల్లిలో కిడ్నీ వ్యాధితో దానమ్మ మృతిపై చర్చించారు. కిడ్నీ రోగుల మృతి చెందుతున్నా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపడం లేదని, కిడ్నీ రీసెర్చ్ సెంటర్ మంజూరై మూడేళ్లు దాటినా పూర్తి చేయలేకపోయారని అన్నారు. రీసెర్చ్ సెంటర్ ప్రకటించిన నేపథ్యంలో నెఫ్రాలజిస్టుని, సిబ్బందిని నియమించి ప్రాథమికంగా రెగ్యులర్ చెకప్ చేసి కౌన్సిలింగ్ ఇప్పించాలని కోరారు. గతంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌లు కూడా మూలకు చేరిపోయాయని, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అందరు చనిపోయాక రీసెర్చి సెంటర్ ప్రారంభిస్తే ప్రయోజనమేమిటని ప్రశ్నించారు. ఉద్దానంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి అందరికీ వైద్య పరీక్షలు చేసి క్రియేటినైన్ శాతం ప్రమాద స్థాయికి చేరక ముందే గుర్తించాలని సూచించారు. సమావేశంలో వామపక్ష నాయకులు సి.హెచ్.వేణుగోపాల్, ఎన్.గణపతి, మద్దిల రామారావు, టి.సన్యాసిరావు, కె.ఈశ్వరమ్మ, అఖిల్‌లు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలందించాలి

విశాలాంధ్ర - కాశీబుగ్గ: రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి దాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. సోమవారం పలాస ప్రభుత్వా సుపత్రిని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్య సిబ్బంది ఎటువంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆయనతో పాటు పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైసీపీ నాయకులు, వైద్యులు ఉన్నారు.

అగ్రి బాధితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్: గత ఎన్నికల సమయంలో అప్పటి ప్రతిపక్ష నేతగా, ప్రస్తుత ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చి బాధితులకు ఉపశమనం కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ బాధితులు, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం తహశీల్దార్‌లకు అగ్రి అసో సియేషన్ తరపున విజ్ఞాపన పత్రాలను అందజేశారు. 'అగ్రి' అసోసియేషన్ నాయకులు పి.గోవిందరావు, బలగ శ్రీరా మ్మూర్తిల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి డీటీ రాజుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తి న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన జగన్ మోహన్‌రెడ్డి రూ.10లు, రూ.20వేలు డిపాజిట్‌ల వారికే కొన్ని నిధులు విడుదల చేసి చేతులు దులు పుకున్నారని అన్నారు. వారికి కూడా పూర్తిస్థాయిలో న్యాయం చేయలేదని, రూ.20 వేలు పైన డిపాజిట్‌దారులకు తక్షణమే వారి డబ్బులు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గౌరవ సలహాదారులు చిక్కాల గోవి ందరావు, శ్రీకాకుళం నగర సీపీఐ కార్యదర్శి డోల శంకరరావు, సీపీఐ సమితి సభ్యులు నిమ్మాడ కృష్ణమూర్తి, అగ్రిగోల్డ్ అసోసి యేషన్ సభ్యులు, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు అందని న్యాయం

మూడేళ్లు గడిచినా చెల్లింపులు జరపని వైనం
తహశీల్దార్‌కు ఏజెంట్స్ అండ్ కస్టమర్స్ అసోసియేషన్ వినతి

విశాలాంధ్ర - సోంపేట: సోంపేట ప్రాంతానికి చెందిన అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున సోమవారం బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలంటూ వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పూర్తి స్థాయిలో న్యాయం చేసి తీరుతామని హామీ ఇచ్చిన జగన్ మూడున్నరేళ్లు కావచ్చినా ముఖ్య మంత్రిగా ఆ దిశలో ప్రయత్నించకపోవడం దురదృష్ట కరమని వాపో యారు. 20 వేల రూపాయలు పైన డిపాజిట్ చేసిన ఖాతాదారులందరికీ పూర్తి మొత్తాలను విడుదల చేసి మేలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అగ్రిగోల్డ్ కేసు ఇప్పటికి కొలిక్కి రాకుండా వాయిదాలతో కాలక్షేపం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చెక్కులు బౌన్స్ అయిన బాధితులకు బాండ్లు, రశీదులు పోగొట్టుకున్న వారికి వారి అర్జీలు పరిశీలించి అందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు జె.గిరిబాబు, హరేలమ్మ, భాస్కరరావు, లోక నాథం, సురేష్, బి.లోకనాథం, శ్రీను, హరిపాత్రో, ధర్మ, శారద, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: సర్దార్ వలభ్ భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవ ర్యాలీని సోమవారం శ్రీకాకుళం జిల్లా ఎస్పీ ఏ.ఆర్.రాధిక ప్రారంభించారు. శ్రీకాకుళం జిల్లా క్రీడాభివృద్ధి శాఖ, నెహ్రూ యువక కేంద్రం, యువజన సర్వీసుల శాఖల సంయుక్త నిర్వహణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎస్పీ మాట్లాడుతూ మన కర్తవ్యాన్ని నిర్వహించడంతో పాటు దేశ సమైక్యత, సమగ్రత పరిరక్షణ కొరకు మనం చేసే ప్రతీ ప్రతి ప్రయత్నమూ సర్దార్ పటేల్ కు నిజమైన నివాళి అవుతుందన్నారు. దేశంలో సంస్థానాలను విలీనం చేసి అందరి మన్ననలు పొంది ఉక్కుమనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లబాయ్ పటేల్ యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని అన్నారు. అనంతరం నగరంలో డే అండ్ నైట్ జంక్షన్ నుండి కోడిరామ్మూర్తి స్టేడియం వరకు 2 కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, నెహ్రూ యువక కేంద్రం కో..ఆర్డినేటర్ ఉజ్వల్, క్రీడాభివృద్ధి శాఖ అధికారి మాధురీలత, యువజన సంక్షేమ శాఖ అధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - శ్రీకాకుళం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో నవంబర్ 4వ తేదీన ఆమదాలవలస నియోజక వర్గంలో నిర్వహించబడుతున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ చేతుల మీదుగా జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాలో సుమారు 17 స్థానిక, బహుళజాతి ప్రైవేట్ సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని ఈ సదావకాశాన్ని పదవతగతి నుంచి పి.జి వరకు ఏదైనా విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువత సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎస్.ఎస్.డి.సి జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.బి.సాయి శ్రీనివాస్, జిల్లా ఉపాధి కల్పనాధికారి జి.శ్రీనివాసరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ మంత్రిని కలిసిన మండల సమాఖ్య నూతన కార్యవర్గం

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్: నూతనంగా ఎన్నికైన మండల మహిళా సమాఖ్య కార్యవర్గం సోమవారం రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావుని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంత్రి ని దుశ్శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మూకళ్ళ తాతబాబు కూడా అభినందించారు. ఈ కార్య క్రమంలో కొత్తగా ఎన్నికైన శ్రీకాకుళం మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు మూల కృష్ణవేణి, కోశాధికారి కల్లేపల్లి సరోజినీ, కార్యదర్శి ఇప్పిలి పార్వతి, ఏపీఎం వి. సుజాత, సీసీలు పద్మా, లక్ష్మి, సత్యనారాయణ, మండల మహిళా సమైక్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక లారీలతో ఛిద్రమవుతున్న రోడ్లు

- రోజుకు వందల సంఖ్యలో లారీలు
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సర్పంచ్‌లు

విశాలాంధ్ర - కొత్తూరు: వంశధార నది తీరం ఆకులతంపర ఇసుక క్వారీ నుంచి ప్రతీ నిత్యం వందల సంఖ్యలో ఇసుక లోడ్ లారీలు రాకపోకలు సాగిస్తుండడంతో అంగూరు ఆర్.కె పురం తారు రోడ్డు చిద్రమవుతోంది. దీనికి తోడు ఈ రోడ్డు వెంబడి వాహనాలతో వెళ్లాలన్నా, నడిచి వెళ్లాలన్నా జనాలు భయపడుతున్నారని కొత్తూరు మండలంకు చెందిన పలువురు సర్పంచ్‌లు జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. అంగూరు, ఆర్కే పురం రోడ్ మీదుగా 15 గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం వాహనాలు, ఆటోలతో మండల కేంద్రం కొత్తూరులోని వివిధ కార్యాల యాలు, విద్యాసంస్థలకు, షాపింగ్‌లకు రాకపోకలు సాగిస్తుంటారు. ఇసుక లోడ్ లారీలు పెద్ద సంఖ్యలో పగలు, రాత్రుళ్ళు తిరుగుతుండడంతో ప్రజలు ఆర్కే పురం రోడ్డుపై ప్రయాణం అంటే భయపడుతున్నారు. ఆకులతంపర ఇసుక ర్యాంపు నుండి ఇసుక లారీల రాకపోకలకు ప్రత్యామ్నాయ రోడ్లును పరిశీలించాలని జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఇచ్చిన ఫిర్యాదులో సర్పంచ్‌లు కలెక్టర్‌ను కోరారు. ఆకులతంపర, గురండి, సోమరాజాపురం, వసప, సిరుసువాడ, మెట్టూరు బిట్ 1, మెట్టూరు బిట్ 3 సర్పం చ్‌లు నాగళ్ల అప్పన్న, బోర సింహాద్రి నాయుడు, వి.మధు, వలరౌతు పొలినాయుడు, శంకర్, కోయిలాపు శ్రీనివాసరావు, వలరౌతు అఫీస్‌రావు తదితరులు ఉన్నారు.

అగ్రి బాధితులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-టెక్కలి: రాష్ట్ర అగ్రిగోల్డ్ కస్టమర్, ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆదేశానుసారం ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా వున్నప్పుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఏజెంట్లు టెక్కలి తహశీల్దారు బెండి గిరిబాబుకి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అగ్రిగోల్డ్ కేసును విచారిస్తున్న ఏలూరు కోర్టులో తరచూ వాయిదాలు పడుతూ కాలయాపన జరుగు తుందన్నారు. ప్రభుత్వం తరపున న్యాయ స్థానంలో ప్రభుత్వ న్యాయవాది చొరవ చేసుకొని సత్వర విచారణ జరిగేలా కృషి చేయలని, రాష్ట్ర హైకోర్టు సిట్టింగ్ జడ్జితో ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి కేసు విచారించాలని అన్నారు. 20 వేల రూపాయల పైన డిపాజిట్ చేసిన ఖాతాదారులందరికి పూర్తి మొ త్తాలను విడుదల చేసి మేలు చేకూర్చాలని అన్నారు.

20వేల రూపాయలలోపు బాధితులకు పలు కారణాలతో మిగిలి పోయిన పేద పొదుపు దారులందరికీ వెనువెంటనే డిపాజిట్ సొమ్ము చెల్లింపు జరుగున్నట్లు ఆదేశించాల న్నారు. ముఖ్య మంత్రి చేసిన వాగ్దానం ప్రకారం ఆత్మ హత్యలకు, అసహజ మరణాలకు గురైన బాధిత కుటు ంబాల వారికి 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆ కుటుంబ సభ్యులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.జయ సింహా, గుడ్ల రవికుమార్, ఎం.రామారావు, ఎం.రమేష్, కోదండ, బి.నారాయణ రావు, పట్నాయక్, రెడ్డి పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన స్పీకర్

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో నవంబర్ 4వ తేదీన ఆమదాలవలస పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఆవరణలో ఉదయం 9 గంటలకు నిర్వహించబడుతున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం చేతుల మీదుగా క్యాంపు కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎస్.ఎస్.డి.సి జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.బి సాయి శ్రీనివాస్, జిల్లా ఉపాధి కల్పనాధికారి జి.శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా ఉండండి

టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



విశాలాంధ్ర - కోటబొమ్మాళి: వైసీపీ ప్రభుత్వం పాలనలో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు అండగా ఉండాలని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజ రాపు అచ్చెన్నాయుడు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో తనను కలిసిన కార్యకర్తలతో మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో రాక్షస పాలన చేస్తున్నారని, ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు బోయిన శ్రీనివాస్, తంగుడు సునీల్, కోరాడ అచ్చుతరావు, సకలాభక్తుల లక్ష్మణరావు, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస: ప్రతి అర్హులైన లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి దాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. సోమవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 23వ వార్డులో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొని అధికారులతో అక్కడిక్కడే మాట్లాడి కొన్ని సమస్యలను పరిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా వైసీపీ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని, ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారిస్తానని అన్నారు. కార్యక్రమంలో పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, కమిషనర్ రాజగోపాలరావు, కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పలు శాఖల అధికారుల పనితీరుపై సభ్యుల ధ్వజం

విశాలాంధ్ర - రేగిడి: రేగిడి ఆమదాలవలస మండలం సర్వసభ్య సమావేశం సోమవారం జెడ్పీటీసీ పాలవలస ఇందుమతి అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యే కంబాల జోగులు విచ్చేసి మాట్లాడారు. కాంట్రాక్టర్లు నాడు నేడు పనులను అధికారుల సూచనల మేరకే పనిచేస్తున్నప్పటికీ అధికారులు చెప్పినచోట మెటీరియల్ కొనాలని సూచించడం విడ్డూరంగా ఉందని సభ్యులు తెలిపారు. సమగ్ర శిక్ష జేఈ రమణమూర్తి పని తీరు అసలేం బాగోలేదని సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని ఏవో మురళి కృష్ణకు సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో గేదెల వెంకటేశ్వరరావు, ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి తదితరులు ఉన్నారు.

పటేల్ సేవలు చిరస్మరణీయం: సూర శ్రీనివాసరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం: మాజీ ఉప ప్రధానమంత్రి, మాజీ కేంద్ర హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయమని ప్రముఖ పారిశ్రామిక వేత్త, సంఘ సేవకులు సూర శ్రీనివాసరావు అన్నారు. శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ఖాజీపేట యూపీ పాఠశాలలో సోమవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సేవకులు సూర శ్రీనివాసరావుని అలాగే రిటైర్డ్ ఉపాధ్యాయులు, ప్రముఖ కళాకారులు అగ్గున్న బాబూరావులకు శాలువా వేసి జ్ఞాపికలు ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ నాయకులు బిర్లంగి రామ మోహనరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్లె ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు బి.శ్రీధర్, కె.శైలజ, పి.కనకరాజు, జి.దీపికకుమారి, రిటైర్డ్ ఉపాధ్యాయుని గాయత్రి పాల్గొన్నారు.

14వ బెటాలియన్ ఎన్‌సీసీ ర్యాలీ

విశాలాంధ్ర - శ్రీకాకుళం: స్థానిక 14వ ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అమిత్ బెనర్జీ ఆదేశాల మేరకు ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానం నుండి రామలక్ష్మణ జంక్షన్, సూర్య మహల్ జంక్షన్, ఏడురోడ్ల కూడలి మీదుగా, గాంధీ స్మృతి వనాన్ని సందర్శించి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి చేరుకొని ఆ ఉక్కుమనిషికి నివాళులర్పించారు. ఈ ర్యాలీలో అనేక దేశభక్తి నినాదాలు చేసుకుంటూ గాయత్రి డిగ్రీ కాలేజ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పురుషులు ఎన్‌సీసీ విద్యార్థులు, విద్యార్థినిలు యూనిటీ రన్ (ఐక్యత పరుగు)లో 200 మంది పాల్గొన్నట్లుగా ఎన్‌సీసీ అధికారులు కెప్టెన్ వంగా మహేష్, లెఫ్టినెంట్ డాక్టర్ వై.పోలినాయుడు తెలిపారు. జాతీయ ఐక్యత దినోత్సవ ర్యాలీని ప్రొఫెసర్ విష్ణుమూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుబేదార్ మేజర్ గిరీష్, హావల్దార్ పాపారావు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

మంత్రి సీదిరి వ్యాఖ్యలను ఖండిస్తూ తహశీల్దార్‌కు వినతి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: ప్రజా స్వామ్యంలో ఒక పత్రిక విలేకరిని వ్యక్తిగతంగా రాష్ట్ర మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖ అధికారులు ప్రశ్నించటంపై, సంతబొమ్మాళి తహశీల్దార్ చాలమ య్యకు ప్రెస్‌క్లబ్ సభ్యులు వినతి పత్రం సమర్పిం చారు. పత్రికలో తప్పుడు వార్త రాస్తే మంత్రి ఖండించాలని, ఈ నెల 30న మూలపేట గ్రామంలో పోర్టు మీటింగ్ సమయంలో ప్రత్యేకంగా సంతబొమ్మాళి మండలం ఈనాడు విలేకరి సీరపు రవికుమార్‌ని ప్రత్యేకంగా సభాముఖంగా పిలిచి, ఇష్టం వచ్చినట్లు రాస్తే ఎలా అంటూ, వ్యక్తి గతంగా విమర్శలు చేయడంపై ఖండించారు. కార్యక్రమంలో విలేకరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని దుగాన పుట్టుగ గ్రామంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తిప్పన దుర్యోధన రెడ్డి ఆధ్వర్యంలో జెమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో దూగానపుట్టుగ జనసేన నాయకుల అధ్యక్షతన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 250 మంది పేషెంట్లకు ఉచితంగా బీపీ, షుగర్ గుండె వ్యాధి(ఈసీజీ) పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం జనసేన ఇన్‌చార్జ్ దాసరి రాజు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బైపెల్లి ఈశ్వర్, రాష్ట్ర మత్స్యకార విభాగ కార్యదర్శి నాగుల హరి బెహరా పాల్గొన్నారు.

దేవాలయానికి కార్తీకం శోభ

విశాలాంధ్ర - జలుమూరు: దక్షిణకాశీగా పేరొందిన శ్రీ ముఖ లింగేశ్వరాలయంలో తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. భక్తులకు ఉచిత దర్శన లైన్‌ను ఆలయ ఈవో పి.ప్రభాకరరావు ఏర్పాటు చేశారు. ప్రసాదాలను భక్తులకు అందజే శారు. జలుమూరు ఎస్ఐ పారినాయుడుతోపాటు సిబ్బంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా బందోబస్తు నిర్వహించారు.

ఇందిరాగాంధీకి ఘన నివాళులు

విశాలాంధ్ర - టెక్కలి: ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా టెక్కలిలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. శ్రీకాకళం పార్ల మెంటరీ ఇన్‌ఛార్జ్ డా. పేడాడ పరమేశ్వరరావు మాట్లాడుతూ ఇందిరమ్మ దేశంలో దళితులకు, బడుగు బల హీన వర్గాలకు, పేదలకు దైవంతో సమానం అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి చింతాడ దిలీప్, జిల్లా కార్యదర్శి పొట్నూరు ఆనందరావు, మండల పార్టీ అధ్యక్షుడు సాసుమాన ధర్మారావు, విశ్రాంత ఉపాధ్యాయులు చింతాడ పార్వతీశం, లక్ష్మీపతి పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణపై ఎమ్మెల్యే ఆగ్రహం

విశాలాంధ్ర - పాలకొండ: పట్టణంలో పారిశుధ్య పనులు చాలా అధ్వాన్నంగా ఉన్నాయని, పాలకొండ పట్టణంలో ఎక్కడ చూసినా చెత్తకుప్పలే దర్శనమిస్తున్నాయని ఎమ్మెల్యే వి.కళావతి పేర్కొన్నారు. సోమ వారం మున్సిపల్ చైర్‌పర్సన్ వై.రాధాకుమారి అధ్య క్షతన, కమిషనర్ రవిసుధాకర్ పర్యవేక్షణలో మున్సి పల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే కళావతి హాజరై మాట్లాడుతూ పట్టణ పరిధిలో 20 వార్డుల్లో కూడా పారిశుధ్య నిర్వహణ చాలా అధ్వాన్నంగా ఉందని, యుద్ధ ప్రాతిపదికన పారిశు ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి చెత్తను తొలగించాలని అన్నారు. చెత్తను తొలగించే యంత్రాలు పాడైపోతే ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకుని పనులు చేయాలే గానీ, ఎక్కడ చెత్త అక్కడే వదిలేస్తే ఎలా అని ప్రశ్నించారు. ఎజెండాలో పొందుపరిచిన అంశాలను కౌన్సిల్ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ రౌతు హనుమంతరావు, కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ సభ్యులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో వైద్యుడ్ని మార్చాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం: ప్రజలకు అత్యంత అవసరమైన వైద్యం విషయంలో తరచూ స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులపై స్థానిక పాలకవర్గంతో పాటు ప్రభుత్వం కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని 10వ వార్డు కౌన్సిలర్ పి.తేజేశ్వరరావు కౌన్సిల్ సమావేశంలో గళమెత్తారు. మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ సమన్వయంతో చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అధ్యక్షతన సోమవారం కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. 15వ ఆర్థిక సంఘం నిధులతో మున్సి పాలిటీకి అవసరంగా భావించి గార్బేజ్ కలెక్షన్ వాహనాలు, ట్యాంకర్‌లతో పాటు, అంచనా బడ్జెట్‌లో ప్రతిపాదించిన మేరకు కంప్యూటర్ల కొనుగోలు, బోర్ వెల్ పరికరాల కొనుగోలు, స్వదేశీ మత్స్యకార సంఘంకు చేపల చెఱువుల లీజు పెంపు తదితర అంశాలపై వైస్ చైర్ పర్సన్ లాభాల స్వర్ణమణి తదితరులు అభ్యంత రాలు తెలిపారు. మండల కేంద్రమైన ఇచ్ఛాపురం ప్రభు త్వా సుపత్రిలో వైద్య సహాయంపై 10వ వార్డు కౌన్సిలర్ తేజేశ్వర రావు చర్చించారు. అంచంచలంగా మానసిక స్థిరత్వం లేకుండా వ్యవ హరిస్తున్న వైద్యునితో ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని, అతని ప్రవర్తన రోగులకు భయాందోళన కల్గిస్తుందని అన్నారు. అతనికే ఆసుపత్రి పగ్గాలు అప్పగించడం హాస్యాస్పదంగా ఉందని ఇతర వైద్యులను రప్పించేలా చొరవ తీసుకోవాలని చైర్‌పర్సన్‌ను కోరారు.

జిల్లాకు రెండు కోట్ల పనిదినాలు లక్ష్యం

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లాలో ఉపాధి హామీ పథకం కూలీలకు రెండు కోట్ల పనిదినాలు కల్పించడం లక్ష్యంగా కలెక్టర్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు నిర్ణయించారని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు జీవి చిట్టి రాజు తెలిపారు. సోమవారం డ్వామా కార్యాలయంలో ఎపిడిలు,వివిధ విభాగాల ఇంఛార్జిలు, సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చెత్తశుద్ధి కేంద్రాలు, ఖండిత కందకాలు, ఇంకుడు గుంతలు, ప్లాంటేషన్ పనులు సత్వరం చేపట్టి అన్ని పంచాయతీల్లో కనీసం 50 మంది వేతనదారులకు పని కల్పించాలన్నారు. సగటు వేతనం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనితీరులో వెనుకబడిన సిబ్బంది జాబితా తయారు చేయాలని ఎపిడిలకు సూచించారు. వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హౌసింగ్ 90 పనిదినాల కల్పనలో జాప్యం జరుగుతుండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ మేనేజర్ స్వరూప రాణి, ఎపిడిలు అమ్మినాయుడు, హరిత, శైలజ, మురళీకృష్ణ, యుగంధర్, రవి, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రాజపురంలో గడప-గడపకు మన ప్రభుత్వం



విశాలాంధ్ర - కవిటి: మండలంలోని రాజపురం గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియ విజయసాయిరాజ్ హాజరై ప్రతి ఇంటికి వెళ్లి పథకాలపై ఆరా తీశారు. మండల ఎంపీపీ ప్రతినిది కడియాల ప్రకాష్, సర్పంచ్ సనపల జనాకిరావు ఎంపీటీసీ సభ్యులు సనపల కృష్ణ రావు, ఎస్ ఎన్ పాడి, రంపత్ని చిట్టిబాబు, బెంధాలం డిల్లిబాబు, ఎంపీడీవో పి. సూర్య నారాయణ రెడ్డి, వివిధ మండలాల పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, మండల వైస్‌ఎంపీపీలు,వార్డు కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వైయస్సార్సీపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పీజీ కోర్సులలో చేరి అవకాశాలు అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు వేదికగా నిలుస్తున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్సిటీలో పీజీ కోర్సులు చదివే విద్యార్థులు ఎంపిక చేసుకోవాలని వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు అన్నానరు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పీజీ, ప్రవేశాల కోసం నిర్వహించిన ఏపీ.పి.జి సెట్‌లో భాగంగా విద్యార్థులు నవంబరు మూడవ తేదీ వరకు వెబ్ ఆప్షన్‌లు ఇవ్వాలన్నారు. అక్టోబరు 30న మొదలయ్యిం దని, నవంబరు 3తో ముగుస్తుందన్నారు. అదే రోజున విద్యార్థులు తమ ఆప్షన్‌లను సవరించుకోవచ్చని ఆయన వివరించారు. నవంబరు 5న సీట్ల కేటాయింపు చేస్తారని నవంబరు 7 నుంచి 10వ రకు అడ్మిషన్లు ఉంటాయన్నారు.

సమైక్యతా భావం కలిగి ఉండాలి

విశాలాంధ్ర - ఎల్ఎన్ పేట: లక్ష్మీనర్సుపేట ప్రాథమిక పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్ పర్సన్, దివ్యాంగ ఉద్యోగ సంఘ నాయుకుడు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి సందర్భంగా భారత్ ఏక్తా దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. డా॥మిశ్రో ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జీఎం పాత్రో, వెల్ఫేర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, అంగన్వాడీ టీచర్లు నవభారతి, ఆరుద్ర, విజయలక్ష్మి, వలంటీర్ శ్రావణి పాల్గొన్నారు.

పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాం

విశాలాంధ్ర - కోటబొమ్మాళి: మండలంలో గల చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు ఎంపీపీ ఉన్నత ప్రభుత్వ పాఠశాలకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాయని సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు అప్పలస్వామిలు అన్నారు. వీరు పాఠశాల ఆవరణలో మంచినీరు బోరును తవ్వేందుకు సోమవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మెండ తిరుపతిరావు, నేతింటి చిన్నబాబు, నేతింటి శిమ్ములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాన్‌కాస్ట్‌లో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర- ఆమదాలవలస: మండల పరిధిలోని కాన్ కాస్ట్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం జరిగి పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. సోమవారం జరిగిన ఈ సంఘటనలో దూసి, దూషిపేట, రైల్వే స్టేషన్ ప్రాంతం, పక్కనే ఉన్న పాఠశాల ప్రాంతాలు పూర్తిగా దట్టమైన పొగలు అలముకున్నాయి. నాలుగేళ్లుగా కాన్ కాస్ట్ పరిశ్రమ మూతపడింది. ఇటీవలే కోర్టు నిబంధనలు మేరకు ఏసీఈ, డెవలపర్స్ యాజమాన్యానికి వేలం ద్వారా అప్పగించారు. గతంలో పనిచేసిన కార్మికులకు బకాయిలు చెల్లించకుండా ఫ్యాక్టరీ విక్రయం సరికాదని బాధితులు కోర్టును ఆశ్రయించారు. ఇది ఇలా ఉండగా డెవలపర్స్ కర్మాగారంలోని సామాన్లను, ఐరన్, ఇతర యంత్రాలను గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్నారని బాధిత కార్మికులు జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఈ అగ్ని ప్రమాదం కూడా ఇనుమును గ్యాస్ కట్టర్ ద్వారా కట్ చేస్తు న్నప్పుడు అగ్ని ప్రమాదం సంభవించిందని స్థానికులు అంటున్నారు. దీనిపై యాజమాన్యం ఎటువంటి ప్రకటన చేయలేదు. ఇక్కడ సూపర్వైజర్లుగా పనిచేస్తున్న కొంతమంది సెల్ స్విచ్ ఆఫ్ చేసి పలాయనం చిత్తగించారు. దట్టమైన పొగలతో అగ్నికీలలు ఒక్కసారిగా ఎగసిపడటంతో చుట్టూ ప్రాంతాలకు పొగలు అలముకున్నాయి. దీంతో ఎక్కడ ఏం జరుగుతుందో అన్న భయాందోళనలో స్థానిక ప్రజలు పరుగులు తీశారు. కాన్ కాస్ట్ పరిశ్రమలో పిగ్ ఐరన్ రవాణా అయ్యే బెల్టు కట్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తుంది. ప్రాణ నష్టం లేనప్పటికీ యంత్ర పరికరాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. పరిశ్రమంలో జరుగుతున్న ఘటనలకు జిల్లా ఉన్నతా ధికారులు, పరిశ్రమల యాజమాన్యం దర్యాప్తు నిర్వహించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు ముక్తకంఠంతో అంటున్నారు.

పలాస ప్రభుత్వాసుపత్రిలో ఎం.డి జనరల్ సేవలు

విశాలాంధ్ర - పలాస: పలాస ప్రభుత్వాసుపత్రిలో ఎం.డి జనరల్ మెడిసిన్ సేవలు అందుబాటులో ఉన్నాయని పలాస ప్రభుత్వాసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ ఎం.రమేష్ తెలిపారు. సోమవారం పలాస ప్రభుత్వాసుపత్రిలో ఎం.డి జనరల్ డాక్టర్‌గా మేఘనను ప్రభుత్వం నియమించిందని, ఈమె గతంలో అనేక ప్రభుత్వాసుపత్రిలో ఎం.డి జనరల్ డాక్టర్‌గా సేవలందించారని తెలిపారు. పలాస ప్రభుత్వా సుపత్రిలో ఈమె ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అందుబాటులో ఉంటారని, ప్రజలు వైద్యసేవలు ఉపయోగించుకోవాలని తెలిపారు.

21న కాకినాడలో చౌక డీలర్లు మహాసభ

విశాలాంధ్ర - పలాస: కాకినాడలో ఈ నెల 21వ తేదీన చౌక ధరల దుఖాణదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాసభ నిర్వహిస్తు న్నామని, అందుకు సంబంధించిన డిక్లరేషన్ పత్రాన్ని సోమవారం పలాస ఆర్డీవో సీతారామ్మూర్తికి డీలర్ల సంఘం అందజేశారు. కార్య క్రమంలో జిల్లా రేషన్ డీలర్లు సంఘం అధ్యక్షులు డి.సోమేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వి.భాస్కరరావు, వై.ఎస్.ఎన్.మూర్తి, లంబాడ మోహనరావు, మెట్ట కామేశ్వరరావులు పాల్గొన్నారు.

వామన అవతారంలో జనార్ధనస్వామి

విశాలాంధ్ర - సోంపేట: మండలం బారువ గ్రామంలో ప్రసిద్ధి గాంచిన బ్రహ్మ జనార్ధన స్వామి ఆలయంలో స్వామి వారు సోమవారం వామన అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ అవతారాన్ని తిల కించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఆలయ కమిటీ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

మాకు సహకరిస్తే... మేము సహకరిస్తాం

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు: మాకు సహకరిస్తే.. మేము సహకరిస్తామని నువ్వలరేవు గ్రామస్తులు అన్నారు. నువ్వలరేవు వంతెన కోసం సుమారు 94 ఇళ్లు నష్టపోతున్నాయని, తహశీలార్లు అప్పల స్వామి, ఎంపిడివో ఈశ్వరమ్మ గ్రామస్తులతో కలిసి సచివాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ, జిల్లా వైస్ చైర్మన్ పాలిన శ్రావణి శ్రీనివాసు మాట్లాడుతూ అందరికీ ఒక దగ్గరే ఇళ్ల స్థలాలు ఇస్తామని అన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ మాకు ఇళ్లు కట్టించి ఇస్తే మేము ఇళు ఖాళీ చేస్తామని, అప్పటి వరకు ఇళ్లు ఖాళీ చేయమని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, ఎంపీటీసీ ముకుంద, సర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీర అడుగుజాడల్లో నడవాలి

విశాలాంధ్ర-మందస: దివంగత సీర నాగేశ్వరరావు అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని మందస మండల టీడీపీ అధ్యక్షులు బావన దుర్యోదన అన్నారు. సోమవారం డిమిరియా గ్రామంలో సీర నాగేశ్వరరావు 10వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో లబ్బ రుద్రయ్య, నవీన్‌కుమార్, తలగాన రాజశేఖర్, డొంకురు తిరుపతి, కర్తల ఆనందరావు, ప్రకాష పానిగ్రాహి, పల్లి మోహనరావు, కుప్పాయి కుర్మారావు, సీర బాపూజీ, అగ్గున్న జయరాజు, జగబందు బెహరాలు పాల్గొన్నారు.

కేటీ రోడ్డు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-కాశీబుగ్గ: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో కె.టి రోడ్డు విస్తరణ పనులు, డ్రైనేజీ పనులు వేగవంతంగా నిర్వహించాలని రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆదేశించారు. సోమవారం కె.టి రోడ్డులో జరుగుతున్న అభివృద్ధి పనులు, డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించారు. ఆయనతో పాటు కమిషనర్ రాజగోపాల్, డి.ఈ.ఈ, అధికారులు పాల్గొన్నారు.

ఏనాటి కొండలను ఎస్టీలుగా పునరుద్దరించాలి



విశాలాంధ్ర - కోటబొమ్మాళి: ఏనాటి కొండలను ఎస్టీ కులంగా మళ్లీ పునరుద్ధరణ చేయాలని కోటబొమ్మాళి మండల జనసేన నాయకులు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జె.ఈశ్వరమ్మకు సోమవారం వినతిపత్రం అందజేశారు. మండలంలో ఉన్న ఏనాటి కొండలకు కుల ధ్రువీకరణ పత్రం లేక, ప్రభుత్వ పథకాలు, స్కాలర్ షిప్స్ తదితర సంక్షేమ పథకాలు అందాక, విద్యార్థులు చదువులకు వెళ్ల లేక నానా అవస్థలు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో జనసేన నాయకులు కోటి, సుధీర్, రాజేష్, వినోద్, ప్రసాద్, పవన్, చందు, ఎల్.ప్రసాద్‌లు కోరారు.

శ్రీ వైష్ణవ సంఘం కమిటీ సమావేశం

విశాలాంధ్ర - శ్రీకాకుళం కలెక్టరేట్: స్థానిక ఎన్జీవో హోంలో చాత్తాద శ్రీవైష్ణవ సంఘం నూతన పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కమిటీలో నూతన పట్టణ అధ్యక్షుడిగా తాలూరి నవీన్, కార్యదర్శిగా కోవులకొండ కుమార్, కోశాధికారిగా మల్లవిల్లి రవి, సహాయ కార్యదర్శిగా తిరుమల శరత్ కుమార్, ఉపాధ్యక్షులుగా పండా సుబ్రహ్మణ్యం, తిరువరంగం దివాకర్, సామగానం అనిల్ కుమార్, ఎతి రాజ్యం గుల్సన్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా పన్నీరు వెంకట రమణ, తెర్లాపు వెంకటరమణ మూర్తి, కూరందాసు రాంబాబు, పన్నీరు వెంకట రమణ, మందూరి జ్ఞాన భాస్కర్‌లని నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆలవెల్లి తిరుమలేశ్వర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరంగం మధుసూదనరావు, ఎతిరాజ్యం శోభన్ బాబు, కార్యదర్శి కోవెలకొండ ఆనంద్, కోశాధికారి కోవెలకొండ చిట్టిబాబు, గౌరవ అధ్యక్షులు వేదాంతం తిరుమలరావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలో పనులు గుర్తించాలి

విశాలాంధ్ర - రేగిడి: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సమావేశ మందిరంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లుతో ఏపీఓ హరినాథ్ సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-2024 ఆర్థిక సంవత్సరంలో గ్రామ సభల ద్వారా పనులను గుర్తించి, వాటి వివరముల ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసి రామినాయుడు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సత్తా చాటిన బోరుభద్ర విద్యార్థులు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: సిక్కోలు గణిత సంఘం నిర్వహించిన గణిత ప్రతిభా పరీక్షలో సంతబొమ్మాళి మండల స్థాయిలో బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. 9వ తరగతి విభాగంలో పాఠశాలకి చెందిన డోకి వేదేశ్ భగవాన్ మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవగా, ముద్దపు రీతికా తృతీయ స్థానం, పాలిన హారిక నాలుగవ స్థానం, రవితేజ ఐదవ స్థానంలో నిలిచి బహుమతులు సాధించారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయులు, టి.వి.రమణ మూర్తి, ఉపాధ్యాయులు బాడాన రాజు, గణిత ఉపాధ్యాయులు బి.తాతారావు, కె.త్రినాధ రావు, బి.శాంతారావు అభినందించారు.

స్పందన అర్జీలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: స్పందన అర్జీలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ, మహిళా శిశు సంక్షేమం, మత్స్య శాఖ, పంచాయతీ రాజ్, గృహ నిర్మాణ శాఖ, డ్వామా, మున్సిపల్ కార్పొరేషన్, ఉద్యానవన, దేవదాయ శాఖ, తదితర శాఖలకు సంబంధించిన సమస్యలపై అర్జీలు స్వీకరించారు. అర్జీదారుల నుండి 280 అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో ఆర్డీవో బి.శాంతి, ఉప కలెక్టర్ జి.జయదేవి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉద్యోగ మేళాకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరించారు.

కార్తీక సమారాధన దిగ్విజయం చేయాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం: కార్తీక సమారాధన (వన భోజనాలు) నవంబర్ 13వ తేదీ ఆదివారం రాగో లులో ఉన్న రొక్కం గారి తోటలో జిల్లా అధ్యక్షులు రొక్కం సూర్య ప్రకాష్‌రావు ఆధ్వర్యంలో జరుగుతాయని జిల్లా కార్యవర్గం, పెద్దలు తెలిపారు. జిల్లా సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు మనమంతా కృషి చేద్దామని, జిల్లా తెలగ కళ్యాణ మండపం నిర్మాణ దశలో ఉందని, అది పూర్తి చేసుకొనే దిశగా మనందరం అడుగులు వేద్దామ న్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల నీలాద్రి, సుంకర కృష్ణ, మునుకోటి సత్యనారాయణ, ఊడీ శ్యాము, త్రిపురాన రాజేంద్ర దాస్, ఇనుముల జనార్ధన, బోనం మురళి,కె. శశిభూషణరావు, రొక్కం సత్య నారాయణ, గోపిశెట్టి అమ రనాద్, గోలి కృష్ణారావు, గొంటి వెంకటరమణ, ఎం.మాధ వరావు, వై.వెంకటరమణ, కేశిరెడ్డి వెంకటేశ్వ రరావు, కె.వేణుగోపాల్, కె.హేమంత్ కుమార్, సిహెచ్ తిరుమల రావు, డి.చిరంజీవులు, కేశిరెడ్డి ఢిల్లీరావు, సిరిగిరి నవ చైతన్య, కె.జీవనరావు, ఎం.చలపతి బాబు, సిహెచ్ రవి కుమార్, కె.వెంకటరావు, టి.ధర్మా రావు, వి.కేశవ రావు, జి.మురళీమోహన్, కె.హరీష్ కుమార్, ఎం.సత్య నారా యణ, కె.నారాయణరావు, ఎస్.దయానందరావు, అడపా శాంతి, గోలి కృష్ణారావు, వీర ప్రసాద్, ఎం.తార కేశ్వర రావు, పిల్లల శ్రీధర్, డి.అప్పారావు పాల్గొన్నారు.

అంబరాన్ని తాకిన అక్కమాంబ బోనాల సంబరాలు

విశాలాంధ్ర - పొందూరు: పొందూరు పుడమిపై నాలుగు వందల శతకములో వెలసి ఉన్న పొందూరు ప్రజల ఆరాధ్య దైవం అక్కమాంబ తల్లి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అక్కమాంబకు ప్రీతికరమైన సోమవారం వేకువజామున నుండి వేలాదిమంది ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలతో అమ్మతల్లిని స్మరించుకుంటూ అక్క మాంబ దర్శనం చేసుకున్నారు. అక్కమాంబ ఆలయ ప్రాంగణంలో బారులు తీరిన భక్తులు తల్లిని స్మరించుకుంటూ తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తుల సౌకర్యార్థం అక్కమాంబ టైలర్ యూనియన్ వారి సౌజన్యంతో పులిహోర ప్రసాదాన్ని అందించగా, స్థానిక ఏఆర్ ఎస్ఐ రాంబిల్లి రాము కుటుంబ సభ్యులు భక్తులకు చక్ర పొంగళ్ళు అందించారు. పేరంటాలు తల్లి బోనాలను దర్శించేందుకు రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం సతి సమేతంగా అక్కమాంబను దర్శించుకు న్నారు. జిల్లా టీడీపీ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, ఆముదాలవలస నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ కూన రవికుమార్, మండల మాజీ ఎంపీపీ కూన ప్రమీల, మాజీ ఎంపీపీ సువారి దివ్య, రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి సువార గాంధీ, ఎంపీపీ కిల్లి ఉషారాణి, జెడ్పీటీసీ సభ్యులు లోలుగు కాంతారావు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు లోలుగు శ్రీరామ నాయుడు, ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి పాల్గొన్నారు.

చెత్తకుండీలు తొలగించండి

విశాలాంధ్ర - పాలకొండ: పట్టణ పరిధిలో దుర్గ గుడి నుంచి కస్పావీధికి వెళ్లే మార్గంలో గెడ్డవీధి జంక్షన్‌లో, నెయ్యిలవీధి జంక్షన్‌లో ఉన్న చెత్తకుండీ(డస్ట్‌బిన్)లు తక్షణమే తొలగించాలని 13వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ బాసూరు కాంతారావు సోమవారం కమిషనర్ రవి సుధాకర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కమిషనర్‌తో మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా అత్యంత చిన్న రహదారులు కావడంతో గెడ్డవీధి, నెయ్యిలవీధి జంక్షన్‌లలో డెస్ట్‌బిన్‌లు పెట్టడం వలన కోట్లవీధి, గోగువీధి తదితర ప్రాంతాల్లో తీవ్రమైన సమస్యలు ఏర్పాడ్డాయని, ఆ ప్రాంతాలన్నీ అత్యంత దుర్గంధభరితంగా తయారయ్యాయని వెంటనే సమస్య పరిష్కరించాలని అన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కౌన్సిలర్‌తో పాటు బెహరా వెంకట గోవర్ధనరావు, ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ వైఆర్‌కె పాత్రో తదితరులు ఉన్నారు.

ట్రిపుల్ ఐటీ ఏవోగా సత్యనారాయణ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ట్రిపుల్ ఐటీ, శ్రీకాకుళం క్యాంపస్ ఏవోగా ఎం.సత్యనారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెక్చరరర్‌గా పనిచేస్తున్న సత్యనారాయణను ఏవోగా డిప్యూటేషన్‌పై ఇక్కడ నియమించారు. ఏవోను ట్రిపుల్ ఐటీ డైరక్టర్ ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వరరావు అభినందించారు.

బీఆర్‌ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో 191 మందికి సీట్ల కేటాయింపు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో 191 మందికి సీట్ల కేటాయింపు జరిగిందని వీసీ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు తెలిపారు. సీఎస్‌ఈ, ఈసీఈ, ఈఈఈ మెకానికల్, సివిల్ బ్రాంచ్‌ల్లో మొత్తం 330 సీట్లు ఉన్నాయని, ఇందులో 191 మందికి కేటాయించారన్నారు. వర్సిటీ, అనుబంధ కళాశాలల పీజీ విద్యార్థుల 1,4 సెమిస్టర్ ఫలితాలను రెండు రోజుల్లో వెల్లడిస్తామని చెప్పారు. డిగ్రీ ఒకటవ సెమిస్టర్ జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తయిందన్నారు. డిగ్రీ 3వ సెమిస్టర్ ఫలితాలను జ్ఞానభూమి పోర్టలలో పొందుపరుస్తామన్నారు.

వైస్ ఎంపీపీ గోపయ్యకు పరామర్శ

విశాలాంధ్ర-కవిటి: ఇటీవల ప్రమాదంలో గాయపడిన వైస్ ఎంపీపీ 2 కర్రీ గోపయ్యకు మండల వైసీపీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వగ్రామం పెద్దకర్రివానిపాలెం వెళ్లి ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, బెజ్జిపుట్టుగ సర్పంచ్ ఎస్వీ నారాయణ స్వామి, వైసిపి నాయకులు ఎస్వీ ప్రవీణ్, నీలయ్య, జగన్నాథం పాల్గొన్నారు.

కుంటిభద్ర సమస్యలపై వినతి

విశాలాంధ్ర-కొత్తూరు: మండలం కుంటి భద్ర గ్రామంలో నెలకొన్న సమస్యలపై కొత్తూరు జెడ్పీటీసీ కామక ప్రభావతి, ప్రతినిధి కామక త్రినాధరావు సోమవారం జిల్లా పరిషత్ సిఇఓకి వినతిపత్రం అందజేశారు. కుంటిభద్ర గ్రామంలో ఒక కమ్యూనిటీ హాల్ ప్రధాన రహదారిని కలుపుకొని తారు రోడ్ నిర్మాణం, తాగు నీటి సౌకర్యం, కొన్ని వీధుల్లో సిమెంట్ రోడ్లు నిర్మాణం తదితర సమస్యలపై వినతిపత్రం ఇచ్చినట్లు జెడ్పిటిసి ప్రతినిధి త్రినాద్‌రావు తెలిపారు.

శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

విశాలాంధ్ర-పొందూరు: ఆధ్యాత్మిక పరిడా వెళ్లే పొందూరు మండలంలో కార్తీకమాస పర్వదినం పురస్కరించుకుని శివాల యాల్లో ఓంకార నామ స్మరణాలు మార్మోగాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలతో వేకువ జాము నుండి శివాలయాలు భక్తులు తాకిడితో రద్దీగా నిలిచింది.

వంగర: రాష్ట్రంలో పేరెన్నికగన్న దేవాలయాల్లో సంగాంలో త్రివేణి సంగమం వద్ద ఆదివారం అర్ధరాత్రి నుండే కార్తీకమాస పూజల్లో భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం తొలి సోమవారం నేపథ్యంలో సంగాంతో శైవక్షేత్రాలన్నీ శివనామస్మరణతో మార్మోగి పోతున్నాయి. హిందువులకు ఇష్టమైన మాసం కార్తీకం. ఈ మాసం పరమశివుడికి ఎంతో ప్రీతిపాత్రమైనది. కార్తీక మాసంలో సోమవారాల్లో భగవంతుడిని పూజించి..దానధర్మాలు చేస్తే పాపాల విముక్తి లభించడమే కాకుండా మోక్షం లభిస్తుందని నమ్ముతారు.

అమరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: గిరిజన రైతాంగ పోరాట తొలి అమరులు కామ్రేడ్స్ కోరన్న మంగన్నల 55వ వర్ధంతి సభ శ్రీకాకుళం-ఆమదాలవలస బైపాస్ రోడ్డు వద్ద ఉన్న అమరుల స్థూపం వద్ద స్ఫూర్తి దాయకంగా జరిగింది. ముందుగా భూమి కోసం, భుక్తి కోసం విముక్తి కోసం పోరాడి అమరులైన వారందరికీ జోహార్లు తెలియజేస్తూ నివాళు లర్పించారు. రైతుకూలీ సంఘం (ఆం.ప్ర) రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ, రాష్ట్ర సహాయ కార్య దర్శి దంతులూరి వర్మ, జిల్లా కార్యదర్శి టి అరుణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు పుష్పాంజలి ఘటించారు. ఈ సభలో స్త్రీ విముక్తి సంఘటన మహిళా సంఘం నాయకురాలు జి అమ్మాజీ, పిడిఎస్‌ఓ రాష్ట్ర సహాయ కార్యదర్శి కే.గౌతమి,బొబ్బిలి పట్టణ కళాసీ సంఘం అధ్యక్షులు భోగాది.అప్పల స్వామి, రైతుకూలీ సంఘం (ఆం.ప్ర) జిల్లా అధ్యక్షులు పి. పోలారావు తదితరులు పాల్గొన్నారు.

అక్కమాంబను దర్శించుకున్న తమ్మినేని

విశాలాంధ్ర-పొందూరు: ఉత్తరాంధ్రప్రదల ఆరాధ్య దైవంగా పూజింపబడుతున్న అక్కమాంబ పేరంటాలు తల్లిని రాష్ట్ర శాసనసభాపతి తమ్మనేని సీతారాం సతీసమేతంగాఅమ్మను దర్శించు కున్నారు. వేద పండితుల మంత్రో చరణాల మధ్య ఆలయ కమిటీ సభ్యులు స్వీకర్‌కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ యూత్ విభాగ్ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, మండల వైసీపీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, మండల ఎంపీపీ కిల్లి ఉషా నాగేశ్వరరావు, పొందూరు పట్టణ వైసిపి అధ్యక్షులు గాదు నాగరాజు, ప్రముఖ వ్యాపారవేత్త గుడ్ల మోహనరావు పాల్గొన్నారు.

చదువుతో పాటు భగవద్భక్తి అవసరం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: చదువుతో పాటు భగవద్భక్తి, అవసరమని సంత బొమ్మాళి హైస్కూలు ప్రధానోపాధ్యాయులు బరాటం కామరాజు అన్నారు. సోమవారం సాయంత్రం పాఠశాలలో దేశభక్తి, మాతృ భక్తి, విద్యా శక్తి అనే అంశంపై ఎస్ ఎస్ ఏ సంస్థకు చెందిన ఆధ్యాత్మిక వేత్తలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూ రీసర్వే పత్రాలను పరిశీలించుకోవాలి

విశాలాంధ్ర - జలుమూరు: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సమగ్ర భూసర్వే జలు మూరు మండలంలో శ్రీముఖ లింగం గ్రామంలో ఉన్న రైతుల పొలాల్లో సర్వే పనులు చేపడతామని తెలిపారు. సోమవారం మండలంలో సమావేశం నిర్వహించారు. కనుక రైతులు తమ భూపత్రాలు, ఆధార్, బ్యాంకు ఖాతా నెంబర్లు ప్రతీ రైతులను కలిసి తీసుకోవాలని వీఆర్‌వో విజయబాబు, వాలంటీర్లకు సూచి ంచారు. ప్రతీ రైతు భూమి విస్తీర్ణం తప్పులు లేకుండా చూడాలన్నారు. రాధాగోవింద, నర్సింహ స్వామి, శ్రీముఖ లింగేశ్వ భూములు కూడా ఈ సర్వేలో సమగ్రంగా చూడాలని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలం నారాయణ వలస జంక్షన్ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలైనట్లు స్థానిక ఎస్ఐ షేక్ ఖాదర్ బాషా సోమవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే ఆదివారం సాయంత్రం మండలం పెద్దబమ్మిడి గ్రామానికి చెందిన గురుగు రాజు తన స్నేహితుడు చంద్రశేఖర్‌తో కలిసి ద్విచక్రవాహనంపై సారవకోట మండలం అలుదు నుండి వస్తుండగా నారాయణ వలస జంక్షన్ వద్ద అదుపుతప్పి పడిపోయారు. దీంతో ఇద్దరికి గాయాలయ్యాయి. వీరిని ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా విశ్వశాంతి యజ్ఞం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : పట్టణంలో బెహరా వీధిలో ప్రారంభించిన హరిహరాత్మక విశ్వశాంతి మహాయజ్ఞం ఘనంగా జరిపిస్తున్నారు. ఆదివారం మండలాధివాసం నిర్వహించి, సోమవారం 24ప్రహరలతో నామయజ్ఞాన్ని ప్రారంభించి, ఘృత యజ్ఞం, ఋత్విక్, వరుణ, గోపూజ. అగ్నిస్థాపనం, అన్నయజ్ఞం తదితరాలను శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. సోమవారం ఈ కార్యక్ర మంలో 6వ వార్డు కౌన్సిలర్ రాష్ట్ర వై.సి.పి మహిళా కార్యదర్శి వరపటి మంజులత, పట్టణ వై.సి.పి యువజన విభాగం ప్రతినిధి కోటేశ్వర రావు దంపతులు పాల్గొని ఆశీర్వచనాలు అందుకున్నారు. శాస్త్రపరమైన కార్యక్రమాల ద్వారా మేలు జరుగుతుందని ఈ సందర్భంగా మంజులత అన్నారు.

ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

విశాలాంధ్ర-కవిటి: ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, జాతీయ సమైక్య దినోత్సవం సందర్భంగా మండలంలో పలు పాఠశాలల్లో గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి మండల వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాద్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిరియా వెంకటరమణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్జునుడు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమైక్యత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పేడాడ రాజేశ్వరరావు, ఎన్.ఎస్.ఎస్. పి.ఒ. జె.పాపారావు, పి.హరి, అధ్యాపక సిబ్బంది జి.విష్ణు మూర్తి, కె.ఉగాది నాయుడు, డి.అనసూయ, కె.కరుణశ్రీ, బి.శ్రీనుబాబు, విద్యార్థులు పాల్గొన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బొరివంకలో జాతీయ ఐక్యత దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మొర్రి గోపి, భావన శ్రీమణి, జగన్నాథ దళయి పాల్గొన్నారు. అలాగే పలుచోట్ల జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

టెక్కలి: ప్రభుత్వ డిగ్రీ కళాశాల టెక్కలిలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని (రాష్ట్రీయ ఏక్తాదివస్) రాజ నీతి శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.టి.గోవిం దమ్మ పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగాధిపతి టి.త్రినాధరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పాల్, కె.గొల్ల, వైస్ ప్రిన్సిపాల్ బి.సతీష్, ఇతర అధ్యాపకలు పాల్గొన్నారు.

అరసవల్లి: భారతదేశ దేశ చరిత్రలో నెహ్రూ తర్వాత అత్యుత్తమ ప్రధానిగా చరిత్ర పుటల్లో నిలిచిన వ్యక్తి ఇందిగా గాంధీ అని బొడ్డేపల్లి సత్యవతి పేర్కొన్నారు. సోమవారం ఇందిరాగాంధీ జయంతి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమాలు స్థానిక ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ సముచితమైన, సరైన నిర్ణయాలతో దేశ ఆర్థిక ప్రగతిని ముందుండి నడిపించిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో దేశెళ్ల గోవింద మల్లిబాబు, అంబటి కృష్ణారావు, రెల్ల సురేష్, పైడి నాగభూషణరావు, దన్నాన భోగి నాయుడు, కె.వి.ఎల్.ఎస్. ఈశ్వరి, లఖినేన నారాయణరావు, బస్వా షణ్ముఖరావు, మంత్రి నరసింహమూర్తి, అంబటి దాలి నాయుడు, బొత్స రమణ, లఖినేన సాయిరాం, రాంప్రసాద్, దాలయ్య ఆబోతుల రాము తదితరులు పాల్గొన్నారు.

సోంపేట: సోంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, జింకిభద్ర గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం జాతీయ సమైక్యత దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు.

జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో విద్యార్థులతో సమైక్యత ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యన్నారాయణ, పిఓలు రామినాయుడు, ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు. జింకిభద్ర పాఠశాలలో హెచ్ఎం వేణుగోపాల్, తారక్, నీలిమ, జోగారావు, కాంతారావు, మాధవరావు, పురుషోత్తం, రవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం: విశాల భారతదేశాన్ని రూపుదిద్దడంలో సమైక్యతా శక్తిగా సర్దార్ వల్లభాయి పటేల్ కీలకంగా పనిచేశారని డిఎవి సి.హెచ్.జి.వి.ప్రసాద్ పేర్కొన్నారు. గాంధీ స్మారక నిధి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధుల స్మృతి వనంలో పటేల్ 147వ జయంతి సోమవారం జరిగింది. ఈ సందర్భంగా పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ జి.ఎస్.రామారావు ముఖ్య అతిథి సి.హెచ్.జి.వి.ప్రసాద్, గాంధీ మందిర కమిటీ ప్రతినిధులు సురంగి మోహన్ రావు, జామి భీమశంకర్ మాట్లాడుతూ దేశం మొత్తాన్ని ఏకతాటిపైకి తెచ్చే బృహత్తరమైన కార్యదీక్ష పటేల్ సొంతమన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నటుకుల మోహన్, బరాటం లక్ష్మణరావు, పందిరి అప్పారావు, మెట్ట అనంతంభట్లు, బాడాన దేవభూషణ్, నిక్కు హరిసత్యనారాయణ, పొన్నాడ రవికుమార్, గుత్తు చిన్నారావు, నక్క శంకరరావు, తర్జాడ అప్పలనాయుడు పాల్గొన్నారు.

పలాస: పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం సర్దార్ పటేల్ జన్మదినాన్ని ఐక్యత దినోత్సవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక క్రీడా మైదానంలో ఐక్యత పరుగును నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాల వెంకటమోహన్, పి.డి పి.తవిటయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొండల మధుబాబు, తమ్మినేని వాసుదేవరావు, తమ్మినాన పాపారావులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం కలెక్టరేట్: నగరంలోని ఎల్ఐసి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సెంట్రల్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నటుకుల మోహన్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ భారతదేశం గర్వించ దగ్గ గొప్ప దేశ నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె శివ శంకర్, కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓ డి.దామోదరావు, మజ్జి శ్రీనివాసరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకట అప్పారావు, హ్యూమన్ రైట్స్ స్టేట్ కౌన్సిలర్ బాడాన దేవ భూషణ్, అప్పల నాయుడు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: సర్దార్ వల్లభాయ్ పటేల్ 147వ జయంతి సందర్భంగా సంతబొమ్మాళి ప్రాథమిక మోడల్ పాఠశాలలో, అలాగే సంతబొమ్మాళి, నౌపడ శాఖా గ్రంథాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అంగురు రామారావు, శాఖా గ్రంథాలయాల్లో కె.కృష్ణారావు, బి.రూపావతి ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సన్యాసిరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

ఆమదాలవలస: ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాన్ని ఘనంగా ఆముదాలవలస జూనియర్ కళాశాలలో నిర్వహించారు.

సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి. శ్యామసుందర్ పుష్పమాలను వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి వేసి నివాళులర్పించారు. ఆయన మనలో లేనప్పటికీ ఆయన ఆశయాలను మనం ముందుకు తీసుకువెళ్లాలని విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

కంచిలి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో చల్ల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఏక్తా దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుక పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : స్వాతంత్ర్య సంగ్రామంలో తనదైన పాత్ర పోషించడమే కాక స్వాతంత్ర్యానంతరం దేశ ఉన్నతికి పాటు పడిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభ భాయ్ పటేల్ అని జ్ఞానభారతి పాఠశాల కార్యదర్శి జోహర్‌ఖాన్ అన్నారు. సోమవారం పాఠశాలలో సర్దార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి దేశానికి అతను సేవలందించిన తీరును విద్యార్థులకు వివరించి, అతను ఆద ర్శప్రాయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వి.రమణ మూర్తి, ప్రిన్సిపల్ ఐ.బి.పండా, ఏ.ఓ ప్రేమ్‌సర్జాజ్ తదితరులు పాల్గొన్నారు.